UTF

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

A.P.UNITED TEACHERS' FEDERATION

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002

ఇ-మెయిల్: aputf1974@gmail.com; వెబ్‌సైట్: www.aputf.org; ఫోన్ నం.:0866-2973763

Shaik Sabjee 9440016343

P. Babu Reddy 9490300650

ప్రచురణార్థం

తేది: 06.02.2020

## ఉద్యోగులను నిరాశ పరచిన బడ్జెట్-2020

ఈ రోజు పార్లమెంటులో 2020 బడ్జెట్ ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా వేతన జీవులు చెల్లించే ఆదాయపు పన్ను శ్లాబులు 3 నుండి 6 శ్లాబులకు పెంచుతున్నట్లు, దీనివల్ల స్వల్ప ఆదాయ వేతనాలు కలిగిన వారితో బాటు అధిక ఆదాయం కలిగిన వారికి కూడా ఊరట కలుగుతుందని చెప్పారు. ఇన్‌కంటాక్సు తగ్గింపువల్ల ప్రభుత్వం 40,000 కోట్ల ఆదాయం కోల్పోనుందని, అయినా కొనుగోలు శక్తి పెంచేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 15,00,000 ఆదాయం కలిగిన వ్యక్తి ప్రస్తుతం రూ. 2,73,000/- కడుతుండగా ప్రస్తుతం ప్రకటించిన విధానంతో రూ. 1,95,000/-లు మాత్రమే చెల్లిస్తారని, సుమారు 78,000 టాక్సు మిగులుతుందని అంచనాలు వేసారు.

**ఇన్ కమ్ టాక్సు పాత, కొత్త రేట్లు**

| ప్రస్తుత రేట్లు | | ప్రతిపాదించిన రేట్లు | |
|---|---|---|---|
| రూ. 2,50,000 వరకు | - పన్ను లేదు | రూ. 5,00,000 వరకు | - పన్నులేదు |
| 2.5లక్షలు - 5.00లక్షలు | - 5% పన్ను | 5.00లక్షలు - 7.50లక్షలు | - 10% పన్ను |
| 5.00లక్షలు - 10.00లక్షలు | - 20% పన్ను | 7.50లక్షలు - 10.00లక్షలు | - 15% పన్ను |
| 10.00లక్షలు - పైబడి | - 30% పన్ను | 10.00లక్షలు - 12.50లక్షలు | - 20% పన్ను |
| | | 12.50లక్షలు - 15.00లక్షలు | - 25% పన్ను |
| | | రూ.15,00,000లక్షలు పైబడి | - 30% పన్ను |

**ఇన్ కమ్ టాక్సు క్రొత్త రేట్లు ప్రతిపాదనలలో ట్విస్టు**

ఇన్ కమ్ టాక్సు క్రొత్త రేట్లు ప్రతిపాదించినప్పటికీ ఉద్యోగి తనకు లభిస్తున్న మినహాయింపులన్నీ స్వచ్ఛంధంగా వదులుకుంటేనే క్రొత్తరేట్లు వర్తిస్తాయని, లేకుంటే పాత రేట్ల ప్రకారమే పన్ను చెల్లించవలసి ఉంటుంది. దీనికి గాను ఇప్పటివరకు ఇస్తున్న 100 రకాల మినహాయింపులలో 70 రకాల మినహాయింపులు రద్దు చేస్తున్నట్లు, మరో 30 మినహాయింపులు రానున్న కాలంలో తొలగించనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించడం దీనివల్ల క్రొత్తగా ఉద్యోగంలోకి లభించేవారికి మాత్రమే ఊరట కలుగుతుంది.

**ఉదాహరణకు**

1. ఉద్యోగి వార్షిక ఆదాయం రూ.11,29,732, మినహాయింపులు పోను పన్ను చెల్లించవలసిన సొమ్ము రూ.8,24,880/-లు.
   ప్రస్తుత రేట్లు ప్రకారం చెల్లించవలసింది : రూ. 80,573/-లు
   క్రొత్త రేట్ల ప్రకారం చెల్లించవలసింది : రూ. 91,986/-లు
2. ఉద్యోగి ఆదాయం రూ. 12,03,084, మినహాయింపులు పోను ఆదాయం 8,81,900
   ప్రస్తుత చెల్లించేది : రూ. 92,435/లు, క్రొత్త రేట్ల ప్రకారం : రూ. 1,07,239/-లు

సిపిఎస్ ఉద్యోగులకు వారు చెల్లించే కాంట్రిబ్యూషన్, పదవీ విరమణ సందర్భంగా వచ్చే సొమ్ము, పిఎఫ్ సొమ్ము కలిపి 7.50 లక్షలకు మించకుండా సీలింగు విధించారు.

విద్యారంగానికి పెంచింది నామమాత్రమే : కేంద్ర ప్రభుత్వం 2020-21 సంవత్సరం బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపుల్లో పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. 99,300 కోట్లు కేటాయించినట్లు ప్రకటించినప్పటికీ గత సంవత్సరం కంటే కేవలం 4,446 కోట్లు మాత్రమే అదనంగా కేటాయించారు.

రానున్న విద్యాసంవత్సరం నుండి జాతీయ విద్యావిధానం అమలు జరుపుతామని ప్రకటించారు. అంతేగాక 1.5 మిలియన్ల ప్రజలకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్, డిగ్రీ వరకు ఆన్‌లైన్ విద్యావిధానం పి.పి.పి. పద్ధతిలో మెడికల్ కాలేజీల ఏర్పాటు ప్రకటించారు. కానీ వాటికి తగినన్ని నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు. పైగా విద్యారంగంలో విదేశీ పెట్టుబడులు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఇది విద్యా ప్రైవేటీకరణకు దోహదం చేసేదే తప్ప ప్రభుత్వ విద్యారంగాన్ని బలపరిచేది కాదు. ఇప్పటికే కేంద్రప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌ను ప్రైవేటీకరిస్తూ 75% ఉద్యోగులను తొలగించేలా చేసింది. ఇప్పుడు ఎల్.ఐ.సి.ని కూడా ఆ విధంగానే ప్రైవేటీకరించేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రభుత్వ రంగంలోని సంస్థలను ఒక్కటొక్కటిగా ప్రైవేటీకరిస్తూ ప్రజలకు కాకుండా కార్పొరేట్ శక్తులకే ఊతమిచ్చేలా ఈ బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని యుటిఎఫ్ భావిస్తోంది.

ఇట్లు
భవదీయులు

(షేక్ సాబ్జీ)
అధ్యక్షులు

(పి.బాబురెడ్డి)
ప్రధానకార్యదర్శి